ప్రజాశక్తి
గురువారం 3 ఏప్రిల్ 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





12వ పిఆర్‌సిని ప్రకటించాలి

ప్రజాశక్తి -నెల్లూరు :ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిం చాలని బుధవారం కలెక్టరేట్ వద్ద ఫ్యాప్టో జిల్లాశాఖ ఆధ్వర్యంలో నిరసన జరిగింది. కలెక్టరేట్ వద్దకు వందలాది మంది ఉపాధ్యాయులు తరలిరాగా ఫ్యాప్టో చైర్మన్ మధుసూ దన్ రావు అధ్యక్షతన , సెక్రటరీ జనరల్ సెక్రటరీ జావేద్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చాలని ఉపాధ్యాయు ల, ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించా లని, 12వ పి ఆర్ సి ని వెంటనే వెయ్యాలని ,30 శాతం ఐఆర్ వెంటనే ప్రకటించాలని, పెన్షనర్లకు రావాల్సిన టువంటి బకాయిలను చెల్లించాలని ,117 జీవో రద్దు పరిణామాలను నివారించాలని, తదితర డిమాండ్లు అన్నిటిని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఫ్యాప్టో కో చైర్మన్లు మురళీకృష్ణ ,మాస ప్రసాద్, భాస్కర్ రెడ్డి ,డిప్యూటీ సెక్రటరీ జనరల్ వివి శేషులు ,నరసింహం, హజరత్, పిచ్చిబాబు, కార్యవర్గ సభ్యులు సురేంద్ర, మణి సుబ్బు, దశరథ రాములు, చలపతి శర్మ ,వందలాది మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

రామన్న చెరువులో మట్టి మాఫియా

ప్రయివేటు వెంచర్ కు అక్రమంగా తరలింపు - అధికారుల ఉదాసీనత



అక్రమంగా తవ్విన మట్టిని కేజీబీవీ పక్కన వెంచర్ కు తోలిన దృశ్యం

ప్రజాశక్తి - కందుకూరు

మండలంలోని రోళ్లపాడు రోడ్డుకు ఎదురుగా జాతీయ రహదారి సమీపంలోని రామన్న చెరువులో మట్టి మాఫియా రాజ్యమేలుతోంది. వలేటివారిపాలెంకు చెందిన అధికార పార్టీ నాయకుడిగా చలామణి అవుతున్న ఓ వ్యక్తి జడ్ ఉప్పలపాడు పంచాయతీ పరిధిలోని కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం పక్కన శివాజీ నగర్ పేరుతో ఓ వెంచర్‌ను ఏర్పాటు చేశారు. వెంచర్‌కు చెందిన భూమి జాతీయ రహదారి కన్నా పల్లంగా ఉండడంతో మెరకతోలేందుకు ప్రభుత్వ మట్టిని అక్రమంగా తన వెంచర్‌కు తరలించాడు. 'మా ఊరు.. మా ఇష్టం అంటూ అధికారులెవరి అనుమతులు లేకుండానే 15 ట్రాక్టర్లతో గత 2, 3 రోజులుగా అక్రమంగా మట్టి తోలుతున్నప్పటికీ అన్ని శాఖల అధికారులందరూ అటువైపుగా వెళ్తూ చూస్తున్నారే తప్ప కనీసం వ వాహనాలను ఆపి ప్రశ్నించిన దాఖలాలు లేవు. నిబంధనల ప్రకారం ప్రభుత్వ భూముల్లోని చెరువులో మట్టి తోలు కోవాలంటే ఇరిగేషన్, రెవెన్యూ, మైనింగ్ అధికారుల అనుమతులు తీసుకోవాల్సి ఉంది. అధికార పార్టీ నాయకుడినన్న అహంతో తమనెవరు ప్రశ్నిస్తారని అధికార పార్టీ నాయకుడు అడ్డగోలుగా అక్రమ మట్టి తవ్వకాలకు తెర లేపాడు. బుధవారం ఈ అక్రమ మట్టి తరలింపు వ్యవహారాన్ని పలువురు అధికారుల దష్టికి తేగా ఏమీ తెలియనట్లుగా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు అప్పటికప్పుడు హడావుడి చేయడం గమనార్హం.

రికవరీ చేయగలరా..?

అక్రమ మట్టి తరలింపు వ్యవహారం బహిరంగం కావడంతో అధికారులు మందకొడిగా అప్పుడు స్పందించారు. జరగాల్సిన నష్టం అంతా అప్పటికే జరిగిపోయింది. రామన్న చెరువులో జెసిబి తో పెద్ద గుంటలు పెట్టి దాదాపు రెండు, మూడు వందల ట్రిప్పులకు పైగా మట్టిని అక్రమంగా అప్పటికే వెంచర్‌కు తరలించేశారు. ఈ విషయమై వలేటివారిపాలెం తహశీల్దార్ షేక్ అబ్దుల్ హమీద్ ను బుధవారం ప్రజాశక్తి వివరణ కోరగా పోలీసులకు, ఇరిగేషన్ అధికారులకు సమాచారం అందించామని, చర్యలు తీసుకుంటామని చెప్పడం కొసమెరుపు.



మట్టిని అక్రమంగా ట్రాక్టర్లకు ఎత్తుతున్న జెసిబి

7న తిరుపతిలో

విద్యుత్ ఉద్యోగుల మహాధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు

విద్యుత్ ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 7న తిరుపతిలో ఎస్‌పిడిసిఎల్ కార్యాలయం ఎదుట మహాధర్నా జరగనుందని, ఆ మహాధర్నాకు జిల్లా నుంచి అధిక సంఖ్యలో విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ ముద్రించిన కరపత్రాలు, గోడపత్రికలను ఆవిష్కరించారు. బుధవారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాల యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి యుఈఈయు జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ సుమన్, జిల్లా కోశాధికారి పెంచల ప్రసాద్ హాజరై మాట్లాడారు. విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు యునైటెడ్ ఎలక్ట్రిసిటి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ మహా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే గత నెల 24వ తేదీ నుంచి రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అయినప్పటిక యాజమాన్యం నుంచి ఎటువంటి స్పందన రాకపోవడంతో ఈ మహాధర్నా చేపడు తున్నట్లు తెలిపారు. యుఈఈయు జిల్లా కోశా ధికారి పెంచల ప్రసాద్ మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో కీలకంగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను గత రెండు దశాబ్దాలుగా రెగ్యులర్ చేయక పోవడం చాలా అన్యాయమని వాళ్ళు కోరే న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యుఈఈయు నగర అధ్యక్షులు హరినా రాయణ,ప్రధాన కార్యదర్శి నాగయ్య,ప్రసన్న కుమార్ కాంట్రాక్టు కార్మికుల జిల్లా నాయకులు సురేష్,భాస్కర్, వెంకటేష్, సునీల్, మనోజ్,మహేష్, లోకేష్,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

పలువురు ఉద్యోగులు బదిలీ

నెల్లూరు :నగర పాలక సంస్థ పరిపాలన సౌలభ్యం కోసం, వివిధ విభాగాల పనితీరును క్రమబద్ధీకరించడానికి పలువురు సూపరింటెండెంట్ల బదిలీలను చేపట్టినట్టు కమిషనర్ సూర్య తేజ బుధవారం ఉత్తర్వులను జారీ చేశారు. వి. పద్మావతి సూపరింటెండెంట్ ను ఇంజి నీరింగ్ సెక్షన్ నుంచి ఎలక్షన్ విభాగానికి, ఎ.వి. సులోచన సూపరింటెండెంట్ ను పబ్లిక్ హెల్త్ విభాగం/ ఇంచార్జ్ సూపరింటెండెంట్ మెప్మా నుంచి రెవెన్యూ విభాగానికి, కె. పద్మ సూపరింటెండెంట్ ను టౌన్ ప్లానింగ్ విభాగం నుంచి హౌసింగ్ విభాగానికి, మునిరత్నం సీనియర్ అసిస్టెంట్ ను జిఎస్‌డబ్ల్యూఎస్ విభాగం నుంచి ఇంచార్జ్ సూపరిం టెండెంట్ టౌన్ ప్లానింగ్ విభాగానికి, పి. శ్రీనివాసులు సూపరిం టెండెంట్ ను రెవెన్యూ విభాగం నుంచి పబ్లిక్ హెల్త్ విభాగానికి/ఇంచార్జ్ సూపరింటెండెంట్ గా మెప్మా విభాగానికి, బి. విజయ సీనియర్ అసిస్టెంట్ ను ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ విభాగం నుంచి ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ జిఎస్‌డబ్ల్యూఎస్ విభాగానికి,ఎన్. నరేంద్ర సూపరింటెండెంట్ ను కమాండ్ కంట్రోల్ విభాగం నుంచి ఇంజనీరింగ్ విభాగానికి,జి. బాల సుబ్రహ్మణ్యం సీనియర్ అసిస్టెంట్ ను హౌసింగ్ విభాగం నుంచి మెప్మా విభాగం సీనియర్ అసిస్టెంట్ గా బదిలీలు చేస్తూ కమిషనర్ ఉత్తర్వులను జారీ చేశారు.

పొగాకు ఉత్పత్తుల వినియోగాన్ని నిషేధించండి..

ప్రజాశక్తి-నెల్లూరు

బహిరంగ ప్రదేశాల్లో పొగాకు ఉత్పత్తుల వినియోగాన్ని నిషేధించాలని, పబ్లిక్ ప్రదేశాల్లో పొగాకు ఉత్పత్తుల నిషేధంపై పోస్టర్లను ప్రచారం చేయాలని పారిశుద్ధ్య విభాగం అధికారులు సిబ్బందిని అదనపు కమిషనర్ వై ఓ నందన్ ఆదేశించారు. పారిశుద్ధ్య విభాగం వారాంతపు సమీక్షలో భాగంగా కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో బుధవారం సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో సిగరెట్, బీడీ ఇతర ఉత్పత్తులను వినియోగించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, 18 సంవత్సరాల కన్నా తక్కువ వయసు ఉన్న చిన్నారులకు పొగాకు ఉత్పత్తుల అమ్మకాలను నిషేధించినట్లు అదనపు కమిషనర్ తెలిపారు. పాఠశాలలకు సమీపంలో 100 యార్డుల దూరంలోపు ఎలాంటి పొగాకు ఉత్పత్తుల విక్రయాలు జరపడాన్ని పూర్తిగా నిషేధించామని తెలిపారు. ఇంటింటి చెత్త సేకరణ వాహనాల ద్వారా మాత్రమే వ్యర్థాలను సేకరించాలని, బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేసే వారిని గుర్తించి జరిమానాలు విధించాలని ఆదేశించారు. నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల విక్రయాలపై తనిఖీలు నిర్వహించి దుకాణదారులపై భారీ జరిమానాలు విధించాలని, ప్రత్యామ్నాయ వస్తువుల వినియోగంపై ప్రజలకు అవగాహన పెంచాలని సూచించారు. నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, వెటర్నరీ డాక్టర్ మదన్ మోహన్, అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆఫీసర్ జిజియా బాయి, శానిటేషన్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు ఉన్నారు.



'పల్లా'ను కలిసిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి-కందుకూరు :టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును మంగళగిరి పార్టీ కార్యాలయంలో కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిసారు. పార్టీకి సంబందించిన పలు విషయాలు వారు మాట్లాడుకున్నారు.

జూనియర్ అసిస్టెంట్లకు ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి-నెల్లూరు : నగర పాలక సంస్థలో జూనియర్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్న సి.వి.ఎస్. కిరణ్, టి. రవి కుమార్, ఎల్.పి. వర ప్రసాద్ లకు సీనియర్ అసిస్టెంట్లుగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ కమిషనర్ సూర్య తేజ బుధవారం ఉత్తర్వులను జారీ చేశారు. ఆ ఉత్తర్వులను సంబంధిత ఉద్యోగులకు కమిషనర్ అందజేశారు.

నేడు తపాలా కార్యాలయం ఎదుట ధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు :కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన పార్లమెంట్ సమావేశాల్లో సిసిఎస్ పెన్షన్ రూల్ 1972ను సవరణ చేసేందుకు బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించడాన్ని వ్యతిరేకిస్తూ నేషనల్ కో ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ పెన్షనర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు నగరంలోని ప్రధాన తపాల కార్యాలయం ఎదుట నేడు ఆందోళన కార్యక్రమం జరగనుంది. ఈ మేరకు అసోషియేషన్ నాయకులు బుదవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ చట్ట సవరణ చేయడం వల్ల కేంద్ర, రాష్ట్ర , బీమా , బ్యాంకింగ్ తదితర రంగాల పెన్షన్‌దారులకు, ఉద్యోగులకు భారీ స్థాయిలో ఆర్థిక నష్టం చేకూరుతుందన్నారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలని విజ్ఞప్తి చేస్తూ ప్రధాని నరేంద్రమోడీకి తపాల శాఖ ద్వారా నిరసన పత్రాన్ని పంపించనున్నట్లు తెలిపారు. నేటి ఉదయం నగరంలో ప్రధాన తపాల కార్యాలయం ఎదుట నిర్వహించతలపెట్టిన ధర్నాలో పెన్షనర్లు, బీమా బ్యాంకింగ్ రంగంలో పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన వారు హాజరై జయప్రదం చేయాలని తపాల శాఖ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు జాన్ ఆంటోని, బిఎస్‌ఎన్‌ఎల్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు టి.నాగేశ్వరరావు, సూర్యనారాయణ కోరారు.

పార్కులో మెరుగైన వసతులు : కమిషనర్

ప్రజాశక్తి-నెల్లూరు :నగర పాలక సంస్థ ఆధ్వర్యంలోని స్థానిక చిల్డ్రన్స్ పార్కులో మరింత మెరుగైన వసతులను కల్పించి, పార్కును సందర్శించే వారికి పచ్చదనం, ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ సూర్య తేజ తెలియజేసారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక చిల్డ్రన్స్ పార్కును కమిషనర్ బుధవారం సందర్శించారు.కమిషనర్ మాట్లాడుతూ పార్కులో మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టి సందర్శకులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పర్యవేక్షించ నున్నామని తెలిపారు. పార్కుకు విచ్చేసే సందర్శకులకు అవసరమైన మరుగుదొడ్లు, వాటి నిర్వహణపై ప్రత్యేక దష్టి సారించి క్రమం తప్పకుండా పరిశుభ్రంగా ఉంచేలా తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించామని తెలిపారు. మహిళల కోసం ప్రత్యేకంగా జిమ్ పరికరాలు, షటిల్, ఇతర క్రీడా సౌకర్యాలను ప్రత్యేక ప్రాంగణంలో కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలో ఎక్కువ సంఖ్యలో సందర్శకులు విచ్చేసే చిల్డ్రన్స్ పార్కులో అన్ని రకాల మౌలిక సదుపాయాలు, వసతులు కల్పించడంతోపాటు, ప్రతిరోజు వ్యాయామం కోసం వస్తున్న వాకర్స్ కోసం ప్రత్యేక సదుపాయాలను కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, పార్కును పరిశుభ్రంగా ఉంచేలా వాకర్స్ అసోసియేషన్ సహకరించాలని కమిషనర్ వారికి సూచించారు. పార్కులో పచ్చదనం, మొక్కల పెంపకం, వాకింగ్ ట్రాక్, ఫౌంటైన్ లు, విద్యుత్ దీపాలు, క్రీడా వస్తువులు, వ్యాయామ పరికరాలు, చిన్నపిల్లలకు ఆటవిడుపు వస్తువులు, బెంచీలు, మరుగుదొడ్లు, స్విమ్మింగ్ పూల్, తాగునీటి వసతి తదితర మౌలిక సదుపాయాలను కమిషనర్ పరిశీలించి అవసరమైన మేరకు నూతన వాటిని అమర్చాలని, మరమ్మతు చర్యలను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఈ.ఈ శేషగిరిరావు, ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్, వెటర్నరీ డాక్టర్ మదన్ మోహన్ ఉన్నారు.



పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర దర్యాప్తు చేయాలి

కందుకూరులో భారీ నిరసన ర్యాలీ

ప్రజాశక్తి- కందుకూరు :పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని క్రైస్తవులు, పాస్టర్లు కందుకూరులో బుధవారం భారీ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణ పరిధిలోని పామూరు రహదారి వద్ద నుండి గోనుగుంట వెంకటేశ్వర్లు(తిమోతి) ఆధ్వర్యంలో ర్యాలీ ప్రారంభమైంది. ఈ ర్యాలీ పట్టణంలో పామూరు రహదారి నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరింది. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని ఏవోకు వినతిపత్రం అందజేశారు. గోనుగుంట వెంకటేశ్వర్లు, ప్రభాకర్ ,ఆంటోనీ బాబులు మాట్లాడుతూ ప్రవీణ్ మతికి ముందు కొంతమంది వ్యక్తులు చంపేస్తామని బెదిరించారన్నారు. ఆ అంశాలను పరిగణలోకి తీసుకొని ఈ మృతిపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు తెలియ జేయాల్సిన బాధ్యత ప్రభుత్వం ,పోలీస్ శాఖ అధికారులపై ఉందన్నారు. ఒక మతానికి చెందిన ప్రవీణ్ మతి వెనుక వాస్తవాలు వెలుగులోకి రావాల్సిన అవసరం ఉందని సమగ్ర విచరణ జరిపి వాస్తవాలను వెల్లడంచాలన్నారు. క్రైస్తవ సంఘాల నాయకులు ,పాస్టర్లు జకరయ్య , జి మాథ్యూ ,ఎన్ నాటియల్ ,బి జాన్ ఉన్నారు.



ఆర్‌డిఒ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

అంబేద్కర్‌కు నివాళి

ప్రజాశక్తి-కందుకూరు : అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఈనెల 1 నుంచి 13వ తేది వరకు జరుగుతున్న నివాళులు అర్పించు కార్యక్రమం ఎఎడి అసోసియేషన్, జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ,దమ్మచక్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత నాలుగేళ్ల నుంచి జరుగుతున్నాయి. అందులో భాగంగా రెండో రోజు బుధవారం యర్రగొండపాలెం అంబేద్కర్ యూత్ జైభీమ్ అసోసియేషన్ అధ్వర్యలో నివాళులర్పించారు. ఎర్రగుంటపాలెం జై భీమ్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఎస్ శ్యామ్,ఎన్ కిషోర్ కె మాలాద్రి,డి.రాయుడు,జె కిషోర్,ఎన్ .వెంకటేశ్వర్లు కె కుమార్,ఎన్ మహేష్,ఎం మురళి, ఎస్.మనోజు ఎం నరసింహ,కె కాశీ పవన్,ఎస్ నరసింహ, న్యాయ వాదులు ముప్పవరపు. కిషోర్, డి. మాధవరావు, గాండ్ల. హరి ప్రసాద్, ఎ. ఎ. డి ఉపాధ్యక్షులు చనమాల. కోటేశ్వరరావు, పొనుగోటి. ప్రభాకర్, మెడబలిమి. పుష్పరాజ్ ఉన్నారు.

ఎస్‌సి, ఎస్‌టిల భూముల్లో రోడ్డు నిర్మాణం



కందుకూరు సబ్‌కలెక్టర్ ఆఫీసు వద్ద సిపిఎం అద్వర్యంలో నిరసన తెలుపుతున్న దృశ్యం

పెత్తందారుల పోకడలపై సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి - కందుకూరు : మండలంలోని చిన లాటరపి పంచాయతీలోని పెదలాటరిపిలో ఎస్‌సి, ఎస్‌టిల భూముల్లో పెత్తందారులు అక్రమంగా రోడ్డు వేయడాన్ని నిరసిస్తూ సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజకు సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రం అందజేశారు. దళిత మహిళలు మాట్లాడుతూ 2008లో ప్రభుత్వం సర్వే నెంబర్ 287లో ఎస్‌సి,ఎస్‌టిలు ఎస్టీలు 20 మందికి ఒక్కొక్కరికి 90 సెంట్లు చొప్పున భూమి పంపిణీ చేశారు. అందులో పంటలు పండించుకొని జీవిస్తున్నామని, ప్రస్తుతం ఈ భూముల మీద కన్నేసిన గ్రామ పెత్తందార్లు సోమినేని రవి, మువ్వా మల్లికార్జున, మువ్వా శోభన్ బాబు, ఉప్పుటూరి నారాయణ అర్ధరాత్రి ఆ భూములలో అక్రమంగా రోడ్డు వేసారని సబ్ కలెక్టర్‌కి విన్నవించు కున్నామన్నారు. ఈ సందర్భంగా సిపిఎం గుడ్లూరు ఏరియా కమిటీ కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గుడ్లూరు మండలంలో పట్టాలు పేద్దల చేతుల్లో భూములు దళితుల చేతుల్లో ఉన్నాయని వీటిపై రెవెన్యూ అధికారులకు ఎన్నిసార్లు అర్జీలు ఇచ్చిన ఫలితం కనిపిం చడం లేదన్నారు. చినలాటరిపి పంచా యతీలో దళిత, గిరిజన భూములు బెదిరించి ఆక్రమిం చుకున్న ఘట నలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే అన్యాక్రాం తమైన భూములను స్వాధీనం చేసుకుని పేదలకు పంపిణీ చేయాలని ఈ సందర్భంగా జరిగిన ధర్నాలో సిపిఎం ఏరియా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ స్పందిస్తూ ఆ భూముల జోలికి వారు రారని, మీ భూములను మీరు సాగు చేసుకోవచ్చని దళిత మహిళలకు హామీ ఇచ్చారు పచ్చ రాజేశ్వరి, మల్లికార్జున, కన్నె మాలకొండయ్య ,కన్నె వెంకటరమణమ్మ, తలపల చెంచమ్మ, పొట్లూరి రమణమ్మ, కే మాలకొండమ్మ, తలపల శీను, పుల్లమ్మ, కొండమ్మ, ఆత్మకూరు అంకమ్మ, విజయమ్మ, నారాయణమ్మ, లక్ష్మీ నరసమ్మ, సిసింద్రి తదితరులు ఉన్నారు.

క్షేత్ర స్థాయిలో సబ్ కలెక్టర్ పరిశీలన

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్

మండలం చిన లాట రిపి పంచాయతీలోని పెద లాట రిపి లో, ఎస్సీ ఎస్టీ భూములలో పెత్తందారులు అక్రమంగా రోడ్డు వేయడంపై కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ గారికి సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో సబ్ కలెక్టర్ తిరుమని శ్రీ పూజ వెంటనే క్షేత్ర స్థాయికి వెళ్లి విచారణ చేపట్టారు. ఆ భూముల్లోకి ఎవరూ రారని, నిర్భ యంగా సాగుచేసుకోవాలని దళితులకు హామీనిచ్చారు.



'ప్రకాశం' విద్యార్థుల్లో ఉత్తేజం..!

ప్రజాశక్తి-కందుకూరు : ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ప్రేరణ కలిగించేందుకు "అన్లీషింగ్ ది బెస్ట్ ఇన్ యూ" పేరుతో మోటివేషనల్ స్పీకర్లు కేవీ ప్రదీప్, జేసీ సరస్వతి బుధవారం ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఎంఎల్‌సి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, 20 పాయింట్ల కమిటీ చైర్మన్ లంకా దినకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ప్రేరణాత్మక వక్త ప్రదీప్ ప్రసంగం విద్యార్థుల్లో నూతన ఉత్తేజాన్ని రగిలించి, వారిలో కొత్త ఆలోచనలకు నాంది పలికిందని ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్ ప్రశంసించారు. విద్యార్థుల భవితకు దిక్సూచీగా నిలిచే ఇలాంటి కార్యక్రమాలు అత్యంత ఆవశ్యకమని లంకా దినకర్ ఉద్ఘాటించారు. ఈ స్ఫూర్తిదాయక కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించిన కళాశాల ప్రతినిధి డాక్టర్ కంచర్ల రామయ్య, సాంకేతిక సంచాలకుడు డాక్టర్ కంచర్ల విజయ్ శ్రీనివాస్‌లను ఆయన హృదయ పూర్వకంగా అభినందించారు. ప్రదీప్ దంపతుల ప్రసంగం విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీసి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొంది ంచేలా దిశానిర్దేశం చేసింది. ఆ ప్రసంగం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుంది అని కళాశాల టెక్నికల్ డైరెక్టర్ కంచర్ల విజయ్ శ్రీనివాస్ తెలిపారు.కార్యక్రమం ముగింపులో లంకా దినకర్, ప్రదీప్ దంపతులను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్. రవికుమార్, వైస్ ప్రిన్సిపాల్ వి.హరిబాబు ఉన్నారు.



మాట్లాడుతున్న ప్రదీప్

పరకొండపాడులో తాగునీటి ఇక్కట్లు..

పారిశుధ్యం అస్తవ్యస్తం

ప్రజాశక్తి - గుడ్లూరు రూరల్

గుడ్లూరు మండలంలోని పరకండ పాడు గ్రామంలో తాగునీటి ఇక్కట్లు నెలకొన్నాయి. దీంతోపాటు గ్రామంలోని పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉంది. ఇళ్ల మధ్య ఉండే సిసి రోడ్లు ఇరువైపులా జంగిల్ పెరిగిపోయింది. విష సర్పాలు ఇళ్లలోకి వస్తున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. ఇటీవల ప్రభుత్వం మురికి నీరు రోడ్లమీదకి రాకుండా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని సూచించింది. సచివాలయ సిబ్బంది సర్వే నిర్వహించకుండా ఎక్కడ మురికి నీరు అక్కడే ప్రవహిస్తోంది. అనేకసార్లు గ్రామస్తులు ఫిర్యాదు చేసినా సంబంధిత అధికారులు పట్టించుకోలేదు. గ్రామంలో చేతి బోర్లు మరమ్మతులకు గురయ్యాయి. ఎన్నిసార్లు అధికారులకు చెప్పిన పట్టిం చుకోవడంలేదని గ్రామ సర్పంచ్ కోల కొండయ్యతోపాటు గ్రామస్తులు చెబుతున్నారు. ఆ బోర్లకు మరమ్మతులు చేస్తే గ్రామంలో నీటి సమస్య కొంత వరకైనా తగ్గుతుందని చెబుతున్నారు. ఇటీవల కలెక్టర్ ఓ ఆనంద్ వేసవికాలంలో తాగునీటి ఎద్దడి, ఇతర వేసవి సమస్యల నివారణకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎస్‌సి కాలనీలో స్తంభం ఒరిగిపోయిది. కరెంటు తీగలు చేతికి అందే స్థితిలో ఉన్నాయి. పొంచి ఉన్న ఈ ప్రమాదంపై ఎవరు పట్టించుకోవడం లేదు. గతంలో ప్రజాశక్తి ఈ సమస్యపై కథనం ప్రచురించింది. అయినా అధికారుల్లో చలనం లేకపోవడంతో గ్రామస్తులు పెదవి విరుస్తున్నారు. ఇప్పటికైనా గ్రామంలో నెలకొన్న మౌలిక సమసక్యల పరిష్కారానికి ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



నిబంధనలు ఉల్లంఘించిన

పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-కందుకూరు

రాష్ట్రంలో పెరుగుతున్న ఎండలు, వడగాలులు దష్ట్యా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు ఒంటి పూట బడులు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కందుకూరు పట్టణంలో ఈ ఆదేశాలను పాటించడం లేదు. అన్ని ప్రయివేటు పాఠశాలలు రెండు పూటలా బడులు నిర్వహిస్తున్నాయని, దీని నివారించాల్సిన డిప్యూటీ డిఇఒ, ఇద్దరూ ఎంఇఒలు చోద్యం చూస్తున్నారని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్ రాజశేఖర్ ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. విద్యాశాఖ అధికారులు తీరు మార్చుకోకుండా, ప్రయివేటు పాఠశాలలకే వత్తాసు పలికితే, వారి మీద పై అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఇప్పటికైనా ఎంఈఓ,డిప్యూటీ డిఈఓ ఒంటిపూట బడులు నిర్వహించని పాఠశాలను తనిఖీ చేసి, వారి గుర్తింపు రద్దు కు సిపార్సు చేయాలని డిమాండ్ చేశారు.

ఎక్స్‌ప్రెస్ రైల్లో గ్యాంగ్ దోపిడీ

ప్రజాశక్తి-కోవూరు

మంగళవారం రాత్రి బిట్రగుంట-నెల్లూరు రైల్వే స్టేషన్ల మధ్య అల్లూరు రోడ్ స్టేషన్, పడుగుపాడు స్టేషన్లలో టిఎన్ నెం.20494 (సిడిజి ఎండియు) నెంబర్ గల ఎక్స్‌ప్రెస్‌లో గుర్తు తెలియని గ్యాంగ్ ముఠా హల్ చల్ చేసింది. అర్ధరాత్రి గ్యాంగ్ ముఠా ముకుమ్మడిగా దాడి చేయడంతో పయాణికులు అరుపులు, కేకలతో బెంబేలెత్తారు. 11:13 గంటలకు, అల్లూరు రోడ్ స్టేషన్‌లో అనుకోకుండా సిగ్నల్ ప్రమాదానికి గురికావడం వల్ల ట్రైన్‌ను నిలిపారు.దుండగులే ట్రాక్‌పై సమస్యను సృష్టించి 20 నిమిషాలు నిలిపి వేశారు. కోచ్‌లలో మహిళల మెడలోని బంగారు నగలు దోపిడీ చేశారు. పడుగుపాడు స్టేషన్‌లో మరికొందరు మహిళల మెడల్లో బంగారు నగలు లాక్కుపోయారు.ఈ సంఘటన కారణంగా 6 ఎక్స్‌ప్రెస్ రైళ్లు 25 నిమిషాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. 5 కోచ్‌లలో చైన్ స్నాచింగ్‌లు, బ్యాగ్ లను ఎత్తుకుని వెళ్లారు. ప్రయాణికుల నుంచి వివరాలు సేకరించడానికి రైలును నెల్లూరు, గూడూరులో నిలపకుండా చెన్నయ్ కంట్రోల్, పెరంబదూర్ స్టేషన్‌లో నిలిపి వేశారు.నెల్లూరుకు చెందిన ఆర్‌పిఎఫ్, జిఆర్‌పిఎఫ్ బృందాలు నిర్లక్ష్యం పై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అల్లూరు రోడ్ స్టేషన్‌లోని సిసిటివి ఫుటేజ్‌లను పరిశీలిస్తూ విచారణ జరుపు తున్నారు. ఈ సంఘటనపై స్థానిక పోలీసులు కూడా విచారణ చేపట్టారు.



సంచికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రజల్లో లౌకికతత్వం పెరగాలి

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రజల్లో లౌకికతత్వ ఆలోచనలు పెరగాలని అర్బన్ ఎంఇఒ అబ్దుల్ హమీద్ పేర్కొన్నారు. నగరంలో మిని బైపాస్ లోని ప్రజాశక్తి బుక్ హౌస్‌లో ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రచురితమైన రంజాన్ ప్రత్యేక సంచికను బుధవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడేళ్లుగా లౌకికత్వాన్ని పెంపొందించడంలో భాగంగా ప్రత్యేక సంచికలకు వేసి ప్రజల ఐక్యతకు కషి చేయడం అభినందనీయమన్నారు. ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ ఆవాజ్ నిర్దేశించిన అభివద్ధి భద్రతా లౌకికత్వం సూత్రాలకు కట్టుబడి అవాజ్ మైనారిటీ డెవలప్మెంట్ ఫోరం పనిచేస్తుందన్నారు. అందులో భాగంగానే లౌకికత్వాన్ని పెంపొందిం చేందుకు కషి చేస్తుందన్నారు. రాబోవు రోజుల్లో ఇటువంటివి మరిన్ని సంచికలు వేసి తద్వారా మైనారిటీల సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కషి చేస్తామన్నారు. ఈ సంచికకు ఆర్థికంగా, హార్దికంగా, వ్యాసాలు ఇచ్చిన వారందరికీ కూడా ధన్యవాదాలు తెలిపారు. ప్రజాశక్తి బుక్ హౌస్ ఇన్‌చార్జి కె. అరుణ, ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్, మహమ్మద్ సర్దార్ అహ్మద్, షేక్ ఫయాజ్, పఠాన్ షబ్బీర్ బాషా, షేక్ చాన్ బాషా, మాలకొండేశ్వరరావు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న విద్యార్థులు

ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-వింజమూరు

మండలంలోని రాళ్ళకృష్ణ ప్రభుత్వ ఉన్నత పాఠశాల చాకలకొండ నందు పని సర్దుబాటు కింద కలిగిరి, జలదంకి మండలాల నుంచి విచ్చేసిన ఉపాధ్యాయులు లక్ష్మయ్య, మహేష్‌కు ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షలు ముగించుకున్న విద్యార్థులు వారు చేసిన సేవలకు ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు పోలుబోయిన రమేష్ వారి సేవలను గుర్తు చక్కగా వివరించారు. ముఖ్యంగా వారిద్దరు సంక్రాంతి సెలవులలో, సెలవుదినంలో కూడా పది తరగతి కోసం పాఠశాలకు విచ్చేసి చక్కగా వారివారి సబ్జెక్టులలో తర్ఫీదును ఇచ్చి వారి సొంత నిధులతో విద్యార్థులకు పోషకాహారం అందించి వారిని చక్కగా చదివించి పరీక్షలకు సిద్ధం చేశారని వివరించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

యాదవుల సంక్షేమానికి కృషి


ప్రజాశక్తి-ఉదయగిరి



రాష్ట్రంలోని యాదవుల సంక్షేమానికి యాదవ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ కృషి చేయాలని టిడిపి రాష్ట్ర అగ్రికల్చర్ సెక్రటరీ మాజీ జెడ్‌పి చైర్మన్ పి.చెంచలబాబు యాదవ్ కోరారు. ఈ సందర్భంగా విజయవాడ నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసింహ యాదవ్ పాల్గొన్నారు. అందులో భాగంగా వేదికపై ఆయనను శాలువతో ఘనంగా సన్మానించిన అభినందలు తెలిపారు. అనంతరం చెంచలబాబు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి ప్రవేశ పెడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను నరసింహ యాదవ్ రాష్ట్రంలోని యాదవుల సంక్షేమానికి కృషి చేయా లని వారితో యాదవుల అభివృద్ధి చెందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దుత్తలూరు మాజీ ఎంపిపి శ్రీకుర్రి రవీంద్ర బాబు పాల్గొన్నారు.

ఎంఎల్‌సి బిటి నాయుడుకు అభినందనలు

ప్రజాశక్తి-దుత్తలూరు



రెండోసారి ఎంఎల్‌సిగా ప్రమాణ స్వీకారం చేసిన బిటి నాయుడును అసెంబ్లీ హాల్లో మర్యాదపూర్వకంగా కలిసిన ఉదయగిరి నియోజకవర్గ టిడిపి అధికార ప్రతినిధి, వాల్మీకి సాధికారిక కన్వీనర్ చల్లా ప్రసాద్ ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. అనంతరం చల్లా ప్రసాద్ ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి ఒక్క టిడిపికే సాధ్యమని, అందుకు ఉదాహరణ బిటి నాయుడు లాంటి నాయకుడు అని అలాంటి నాయకుడికి రెండోసారి తెలుగుదేశం ప్రభుత్వం ఎంఎల్‌సిగా ఇవ్వడం బడుగు బలహీన వర్గాలకు చాలా ఆనందకర విషయమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి సంఘం యువ నాయకులు మానం ప్రసాద్, వాల్మీకి సోదరులు ఉన్నారు.

అన్న ప్రసాద వితరణకు విరాళం



ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

జొన్నవాడలోని శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి అమ్మవార్ల నిత్య అన్నదానంకు నెల్లూరు వాస్తవ్యులు సుధాకర్ రెడ్డి - స్వప్న దంపతులు బుధవారం రూ.60వేలు విరాళం ఆలయ ఇఒ అర్వభూమి శ్రీనివాసులు రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా విరాళ దాతలకు స్వామి, అమ్మవార్ల దర్శనం కల్పించి ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం వారిని శేష వస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. నిత్యం శ్రీవార్ల దర్శనార్థం అధిక సంఖ్యలో పాల్గొనే భక్తులకు అన్నదాన సౌకర్యం కల్పించేందుకు పలువురు దాతలు కార్యక్రమంలో పాల్గొని స్వామి అమ్మవార్ల ఆశీర్వాదం పొందాలని ఆలయ ఇఒ దాతలకు పిలుపునిచ్చారు.



పురస్కారాన్ని ఎంఎల్‌ఎ చూపుతున్న మాధవరావు

మాధవరావుకు అభినందనలు

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణానికి చెందిన ప్రముఖ ఇంద్రజాలికులు వేమూలపాటి మాధవరావుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పురస్కారం కళారత్న (హంస) అవార్డును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఆధారం ఉగాది కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా మాధవరావు తనను గుర్తించి అవార్డు అందజేసిన రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖకు సహకరించిన ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అవార్డ్ తీసుకొని కావలికి వచ్చి, ఎంఎల్‌ఎ కావ్య కృష్ణారెడ్డి కలిసి వారికి అవార్డు చూపించి, వారి మన్ననలు పొందడం జరిగిందని మాధవరావు తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు 13వ టిడిపి ఇన్‌ఛార్జ్ పోతుగంటి శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఎంఎల్‌సి నాగబాబుకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కావలి



జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కె.నాగబాబు ఎంఎల్‌సిగా బుధవారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కావలి నియోజకవర్గం జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళల తరఫున ఇన్‌ఛార్జ్ అళహరి సుధాకర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడుతూ జనసేన కోసం ఎన్నో త్యాగాలను, పార్టీ అభివృద్ధికి చేసిన ఆయనకు కావలి నియోజకవర్గం తరఫున హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలుపు కుంటూ, అదేవిధంగా శాసన మండలిలో జనసేన పార్టీ తరఫున హరిప్రసాద్‌తో పాటు నాగబాబు ఇద్దరు ఉండడం పార్టీకి ఎంతో బలము, ప్రజలకు ఉపయోగపడుతుందని తెలిపారు.



గ్రామాలలో ఎంపిడిఒ పర్యటన

ప్రజాశక్తి-కావలి

సర్వేల నిమిత్తం కావలి ఎంపిడిఒ సిహెచ్.శ్రీదేవి తక్కువ ప్రోగ్రెస్ ఉన్న అన్నగారిపాలెం, పెద్ద పట్టపుపాలెం, రుద్రకోటలోని గుమ్మడి బొందల, గ్రామ పంచాయతీల్లో బుధవారం పర్యటించారు. అదేవిధంగా చలంచర్ల, సిరిపురం గ్రామపంచాయతీల్లో సచివాలయంను, ఎస్.డబ్ల్యూ.పి.సి. షెడ్డును తనిఖీ చేశారు.

ప్లాస్టిక్‌ను నియంత్రించాలి : జెవివి

ప్రజాశక్తి-కావలి

కావలిలో ప్లాస్టిక్ వాడకం ఎక్కువ అయిందని, దానిని నియంత్రించాలని జెవివి నాయకులు పేర్కొన్నారు. కావలి పట్టణంలోని రవి నర్సింగ్ హోమ్‌లో బుధవారం కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో బుధవారం అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు అధ్యక్షతన విస్తృత కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ. రవికుమార్, అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కావలి పట్టణంలో విచ్చలవిడిగా ప్లాస్టిక్ సంచులను వాడుతున్నారని, అందుకని ఏప్రిల్ 5వ తేదీ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా కావలి పట్టణంలోని రైతుబజార్ సెంటర్‌లో ప్రజలకు 'పర్యావరణ పరిరక్షణ అవగాహన



మాట్లాడుతున్న జెవివి నాయకులు

నిమిత్తమై' గుడ్డ సంచులను పంపిణీ చేస్తామని తెలియజేశారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం లాగానే "ర్యాంకర్స్ డే"ను జరపడానికి 'ప్లాన్ ఆఫ్ యాక్షన్' (భవిష్యత్ కార్యాచరణ)ను కార్యవర్గ సమావేశంలో చర్చించి తీర్మానించామని తెలియజేశారు. జెవివి ఆశయాలను ముందుకు తీసుకెళ్లే వారికి తమ మద్దతు ఎల్లవేళలా ఉంటుందని, అదేవిధంగా ప్రజలు శాస్త్రీయ ఆలోచన దృక్పథంతో మెలుగుతూ, మూఢనమ్మకాలను పారద్రోలి, ఈ సమాజం అభివృద్ధి వైపు పయనించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెవివి కార్యదర్శి గాదిరెడ్డి.హరనాథ్, కోశాధికారి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు కె.హరినారాయరెడ్డి, సి.కల్లయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.కళ్యాణి, మాధవ, సహాయ కార్యదర్శులు గాదిరెడ్డి.మురళీకృష్ణ, గుణకల.శివయ్య, కార్యవర్గ సభ్యులు ఎం.వి.ఎన్. ప్రసాదరావు, కె.జాన్, పి.వి.ఎన్ సుధాకర్ రావు, షేక్.రఫి, బి.మాధవరావు, వై.కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

వైద్య సిబ్బంది విధి నిర్వహణలో తప్పనిసరిగా బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ దయాకర్ సూచించారు. మండల పరిధిలోని జొన్నవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా పలు రికార్డును పరిశీలించారు. వ్యాక్సినేషన్‌పై సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందజేశారు. ల్యాబ్‌లో రక్త పరీక్షలు చేస్తున్న విధానంపై పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎండలు అధికంగా ఉండటం వల్ల వడదెబ్బ తగిలే అవకాశం ఉందని ప్రజలు ఎక్కువగా బయటకు రావొద్దని వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించి జాగ్రత్తలు పాటించే విధంగా చూడాలన్నారు. ఆసుపత్రిలో ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండే విధంగా చూడాలని విధులలో ఉన్న వైద్య సిబ్బంది 24 గంటలు



సిబ్బందికి సూచనలిస్తున్న ప్రోగామ్ ఆఫీసర్ దయాకర్

హాస్పిటల్లో ఉండాలన్నారు. విధుల్లో ఉన్న డాక్టర్ వినయ్‌కు పలు సూచనలు సలహాలు తెలియజేసి వ్యాధుల సర్వే పై తక్షణమే నివేదికను అందించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అసౌకర్యం కలిగించకుండా పరిశుభ్రతను పాటించాలని సిబ్బందికి తెలిపారు. కార్యక్రమంలో సిహెచ్ఒ సుబ్బమ్మ ల్యాబ్ టెక్నీషియన్ యాసిన్, హెచ్ ఎస్ శివ ఇతర సిబ్బంది ఉన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న సిబ్బంది

ఆర్‌టిసి జోనల్ వర్క్‌షాప్‌లో నిరసన

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలోని ఆర్‌టిసి జోనల్ వర్క్‌షాప్‌లో బుధవారం రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు నేషనల్ మజ్దూర్ యూనియన్ ఎర్ర బ్యాడ్జీలను ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నేషనల్ మజ్దూర్ యూనియన్ నాన్ ఆపరేషన్ కార్యదర్శి ఎం.ఎల్లయ్య మాట్లాడుతూ ప్రస్తుతం ఉద్యోగులకు ఇవ్వాల్సిన నైట్‌అవుట్ అలవెన్సులను రూ.150 నుంచి రూ.400 పెంచాలన్నారు. ముఖ్యంగా వర్క్‌షాప్‌లో కార్మికులకు సంబంధించిన పదోన్నతుల అస్థితిని తొలగించాలన్నారు. దాంతో పాటు అనారోగ్యంతో బాధపడుతున్న కార్మిక ఉద్యోగులకు మెరుగైన ఇహెచ్ఎస్ సేవలను అందించాలన్నారు. కార్యక్రమంలో నాన్ ఆపరేషన్ అధ్యక్షుడు ఎన్‌డి సాజుద్దీన్, అన్ని కమిటీల నాయకులున్నారు.

డిఎస్‌సి ప్రకటనపై హర్షం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

ఏప్రిల్‌లోనే మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాపట్లలో నిర్వహించిన ప్రజా వేదికలో వెల్లడించడంపై మండల పరిధిలోని డిఎస్‌సి అభ్యర్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు డిఎస్‌సి అభ్యర్థులు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ గత వైసిపి గవర్నమెంట్‌లో డిఎస్‌సి అభ్యర్థులు డిఎస్‌సి పరీక్ష కోసం ఫీజులు చెల్లించడం జరిగిందని కానీ అనివార్య కారణాల వల్ల పరీక్ష నిర్వహించలేదని, కూటమి ప్రభుత్వం నిర్వహించబోయే డిఎస్‌సి పరీక్షలో గతంలో చెల్లించిన పరీక్ష ఫీజుతోనే పరీక్ష నిర్వహణ ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు వేడుకున్నారు.

రీసర్వేను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు మండలం వేగూరు గ్రామంలో ఈ వారంలో చేపట్టనున్న భూముల రీసర్వే కార్యక్రమాన్ని గ్రామాల్లో ఉన్న రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ నిర్మలానందబాబా తెలిపారు. మండలంలోని వేగూరు గ్రామంలో బుధవారం సాయంత్రం పురవీధుల్లో రెవెన్యూ సర్వేయర్ అధికార బృందం రీ సర్వేకు సంబంధించి ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేగూరు పంచాయతీకి సంబంధించి ఏయే ప్రాంతాల్లో ఈ రీసర్వే కార్యక్రమాన్ని ప్రారంభిస్తారో రెండు రోజుల ముందుగానే ఆయా ప్రాంతాల్లోని రైతులకు సమాచారం ఇస్తారన్నారు. ఈ రీ సర్వే కార్యక్రమానికి రైతులు హాజరై తమ భూములకు



ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే వాటిని లిఖితపూర్వకమైన ఆర్జీలతో తమకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ ర్యాలీలో రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ మధుసూదన్‌రావు, డిప్యూటీ తహశీల్దార్ ఎస్‌కె నాజర్, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ రవి, సర్వేయర్ రమేష్ యాదవ్, గ్రామ రెవెన్యూ అధికారులు గ్రామ సర్వేయర్లు ఉన్నారు.

యాప్‌లపై అవగాహన అవసరం

ప్రజాశక్తి కోవూరు

అంగన్‌వాడీ కేంద్రాల్లో నూతనంగా ప్రవేశపెట్టిన బాల సంజీవనియాప్ 2.0పై ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలని సిడిపిఒ జ్యోతి అన్నారు. కోవూరులోని ఐసిడిఎస్ కార్యాలయంలో బుధవారం నూతనంగా ప్రవేశపెడుతున్న యాప్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం రూపొందించిన ఈ బాల సంజీవని యాప్ అంగన్‌వాడీ కార్యకర్తలు పనిచేసేందుకు చాలా సులువుగా ఉండేలా రూపొందించారన్నారు. ఈ యాప్‌లో ఆన్‌లైన్‌లో కూడా డేటా ఎంట్రీ చేసుకుని చివరగా ఇంటర్నెట్ సదుపాయం ఉన్న చోట సింక్



మాట్లాడుతున్న సిడిపిఒ జ్యోతి

చేసుకునే అవకాశం ఉందన్నారు. దానిని దృష్టిలో పెట్టుకునిచ ఈ యాప్‌పై ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు రాధిక, ప్రసన్నలక్ష్మి, తదితరులు ఉన్నారు.



నివాళులర్పిస్తున్న యుటిఎఫ్ నాయకులు

విశ్రాంత ఉపాధ్యాయుడు మృతి

ప్రజాశక్తి-ఉదయగిరి

పట్టణానికి చెందిన విశ్రాంతి ఉద్యమ ఉపాధ్యాయులు కల్లూరి నారాయణరెడ్డి మృతి చెందారు. ఈ సందర్భంగా బుధవారం విషయం తెలుసుకున్న స్థానిక యుటిఎఫ్ నాయకులు ఆయన నివాసానికి వెళ్లి ఘన నివాళులర్పించారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో నారాయణరెడ్డి చేసిన పోరాటం, కృషి మరువలేనిదని గుర్తు చేసుకున్నారు. ఆయనకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు వారి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల కమిటీ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.



వసతుల కల్పనే ధ్యేయం..

ప్రజాశక్తి-వరికుంటపాడు

పంచాయతీలో అన్ని గ్రామాలలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కనీస సౌకర్యాలను కల్పించడమే తమ ధ్యేయమని వరికుంటపాడు సర్పంచ్ దిలీప్‌కుమార్ అన్నారు. ఆయన వరికుంటపాడు పంచాయతీలో పేరుకుపోయిన చెత్తాచెదారంతో నిండిన డ్రెయినేజీ కాలువలను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలో స్పెషల్ డ్రైవ్ కింద పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేశానని ఎక్కడా కూడా మురుగు, చెత్తాచెదరం లేకుండా చేస్తానన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రతిఒక్కరికీ అవసరమైనన్ని నీటిని సరఫరా చేస్తానన్నారు. చాలా రోజుల నుంచి మురుగు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లడంతో ఎట్టకేలకు బుధవారం సర్పంచ్ ప్రత్యేక దృష్టి సారించి మురుగును శుభ్రం చేయించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

'ఎఐ'దే భవిష్యత్తు

ప్రజాశక్తి-కోవూరు

రానున్న భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇతర సాంకేతికతలపై ఆధిపత్యం కనబరుస్తుందని, యూనివర్సిటీ టెక్నాలజీ పెట్రోనాస్ డాక్టర్ అశ్విని తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం కళాశాల ఇసిఇ విభాగం ఐఎఐఎంఎల్ విభాగం ఐఎన్‌టిఇ ఆంధ్రప్రదేశ్ విభాగం ఆధ్వర్యంలో లేటెస్ట్ ట్రెండ్స్ ఇన్ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్, ఎఐ టెక్నాలజీస్ అనే సాంకేతిక అంశంపై 2025 అంతర్జాతీయ సాంకేతిక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువ ఇంజనీర్లు ఎఐ, మిషన్ లెర్నింగ్ సాంకేతికతలపై పట్టు సాదించినప్పుడే తమ కెరియర్ ఉన్నత శిఖరాలకు చేరుతుందన్నారు. తిరుపతి ఐఐటీ విభాగాధిపతి డాక్టర్ కేపీ నవీన్ మాట్లాడుతూ ప్రధానంగా ఇంజనీరింగ్ విద్యార్థులు నూతన సాంకేతిక అంశాలపై అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ఇంటెర్నెట్ ఆఫ్ థింగ్స్ అనే అంశంపై దృష్టి సారించి ఉద్యోగ మార్కెట్లో ఎదురయ్యే సవాళ్లను అధిగమించాలని పిలుపునిచ్చారు. తిరుపతి ఎస్‌వి యూనివర్సిటీ సిఎస్ విభాగాధిపతి డాక్టర్ టి.వివేకానందరెడ్డి



మాట్లాడుతున్న డాక్టర్ అశ్విని

మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు నూతన సాంకేతికతలపై పట్టు సాధిస్తూ ఇంజనీరింగ్ ప్రాథమిక అంశాలను పునశ్చరణ చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. ముఖ్యంగా నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించి సమాజ హితమైన ప్రాజెక్టులు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ సందర్భంగా జర్మనీ, అమెరికా, యూకే, ఐర్లాండ్, ఇండియాలోని వివిధ ఇంజనరింగ్ కళాశాలల నుంచి 168 సాంకేతిక పత్రాలు స్వీకరించినట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సందీప్కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడిటోరియల్ బోర్డు సభ్యులు డాక్టర్ బి.ఈశ్వర్‌రెడ్డి, ఇసిఇ విభాగాధిపతి డాక్టర్ యు.పెంచలరెడ్డి, ఎఐఎంఎల్ విభాగాధిపతి డాక్టర్ పి.నాగేంద్ర కుమార్, కళాశాల కార్యదర్శి ఎన్. సుధాకర్రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ జి.సుబ్బారావు, కన్వీనర్లు వి.గ్రాయత్రి, సిహెచ్ అమరనాథ్ శర్మ పాల్గొన్నారు.



వాడీవేడిగా సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-విడవలూరు

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం ఎంపిడిఒ నగేష్ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశం వాడీవేడిగా జరిగింది. కార్యక్రమానికి మండలంలోని అన్నిశాఖల అధికారులు పాల్గొని మండలంలో జరగాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి చర్చించారు. మండల నాయకులు పంచాయతీ నాయకులు జరగాల్సిన చేయాల్సిన పనులను గురించి అధికారులు అడగగా తప్పకుండా పరిశీలించి చేస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో అన్నిశాఖల అధికారులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎపిడి బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి - ఉదయగిరి

ఉపాధి హామీ క్లస్టర్ ఎపిడిగా ఎం.మృధుల బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కావలి, కోవూరు క్లస్టర్లలో ఎపిడిగా పని చేస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా ఉదయగిరికి వచ్చామన్నారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం క్లస్టర్ పరిధిలోని సీతారాంపురం, ఉదయగిరి, దుత్తలూరు, వరికుంటపాడు మండలాల ఎపిఒలతో సమావేశం నిర్వహించారు. వేసవికాలం నేపథ్యంలో ఉదయం 6 గంటలకు 10 గంటలలోపు కూలీలు పనులకు హాజరైలా చూడాలని పనికి తగ్గ వేతనం అందేలా చూడాలని పలు సూచనలను చేశారు. ముఖ్యంగా సిబ్బంది పనుల ప్రదేశాలలో టెంట్లు ఓరస్ ప్యాకెట్లు నీటి క్యాన్లు తప్పనిసరిగా ఉంచాలన్నారు. అలాగే కూలీలు ఎండలు తప్పించు కొనడానికి ఉదయాన్నే పోవడానికి సిబ్బందికి సహరించాలన్నారు. కార్యక్రమంలో ఎపిఒ శ్రీనివాసులు, నాలుగు మండలాల ఎపిఒలు పాల్గొన్నారు.

ఆధార్ నమోదుకు ప్రత్యేక క్యాంపు

ప్రజాశక్తి-విడవలూరు



మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఆధార్‌లోని తప్పులను సవరిస్తామని ఎంపిడిఒ నగేష్ కుమారి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ ఏప్రిల్‌లో విడవలూరు మండలంలో ఆధార్ క్యాంప్‌లు 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు విడవలూరు, వావిళ్ళ, రామతీర్థం గ్రామ సచివాలయాల్లోనే ఆధార్ క్యాంప్‌లు నిర్వహించబడతాయని గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు. మళ్లీ 8వ తేదీ నుంచి 11వ తేదీ వరకు 4 రోజులు దంపూరు సచివాలయంలో ఆధార్ క్యాంప్ నిర్వహిస్తామని, 8, 9 తేదీల్లో పెద్దపాళెం, గాదెలదిన్నె గ్రామ సచివాలయాలలో ఆధార్ క్యాంప్‌లు నిర్వహిస్తామని, 10, 11వ తేదీల్లో ఊటుకూరు-1 గ్రామ సచివాలయంలో, అలగానిపాడు పంచాయతీ కార్యాలయంలో ఆధార్ క్యాంప్ లు నిర్వహిస్తామన్నారు. కావున ప్రజలందరూ, ముఖ్యంగా పాఠశాల, అంగన్‌వాడీ పిల్లలు ఆధార్ నమోదు, ఫోన్ నెంబర్ లింకింగ్, చిరునామా మార్పులు, వేలు ముద్రలు అప్‌డేట్ చేసుకొని సేవలను వినియోగించుకోవాలన్నారు.